ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం 123058

★ ★ ★ Telephones 4212 74343

సంపుటి 15
సంచిక 127

విజయవాడ, నవంబరు 8, 1974 శుక్రవారం

6 పేజీలు
25 పైసలు

పర్వత శిఖరానికి ప్రధాని పేరు

న్యూఢిల్లీ, నవంబర్ 7 — మనాలీ సమీపంలోని ఒక పర్వత శిఖరానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేరులో వున్న "ప్రియదర్శిని" అనే పేరు పెట్టారు.

5,800 అడుగుల ఎత్తువున్న ఈ శిఖరాన్ని కుమారి దీప్తి పరిహార్ అక్టోబర్ 31 న అధిరోహించారు.

ఆ శిఖరానికి ప్రియదర్శిని అని పేరు పెట్టాలని వట్టుపట్టగా ప్రధాని విరునవ్వుతో అంగీకరించారు

—: వి జ్ఞ ప్తి :—

బస్సులకు లారీలకు టాక్సీలకు పెట్రోలు కంపెనీలకు లారీ విడిభాగాలకు లారీ వర్కర్లకు లారీ యజమానులకు —

కృష్ణా జిల్లా ఓనర్సు అసోసియేషన్ (రి) అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెం. 5 11 74 మంది సభ్యులు రోడ్డు రవాణా అమలు పరచబడుతున్నది. కావున మీతో అందరు సహకరించవలసినదిగా కోరుచున్నాము. రోడ్డు పట్టక మీకు అందకపోయినచో అసోసియేషన్ ఆఫీసులో తీసుకొనవలయును ఇట్లు

ది కృష్ణా జిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్
లారీ స్టాండు—విజయవాడ—1 ఫోన్ నెం. 7714.

"బీహార్ సమస్య పరిష్కారానికి మీ వ్యక్తిగత ప్రతిష్ఠను ఉపయోగించండి"

శ్రీ జయప్రకాశ్‌కు హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 7— జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బీహార్ సమస్య పరిష్కారానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన "వ్యక్తిగత ప్రతిష్ఠను" వినియోగించాలని కేంద్రహోమ్ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వం వహించడంవలన బీహార్ సమస్య ధాన్యేళానికి సంబంధించిన సమస్యగా మారిందని అన్నారు.

బీహార్ ప్రయోజనాల దృష్ట్యాను, జాతీయ ప్రయోజనాల దృష్ట్యాను జయప్రకాశ్‌జీ త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం కనుగొనగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ నుంచి నేడు రాష్ట్రానికి వచ్చారు.

ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభను మన ఇష్టం వచ్చినట్టు రద్దుచేయగూడదని అన్నారు.

బీహార్ పరిస్థితిపై పత్రికలవారి ప్రశ్నలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానం చెబుతూ అక్కడ ప్రభుత్వానికి మెజారిటీ వుందని పరిపాలనా యంత్రాంగం విచ్ఛిన్నమయిందని అనజాలమని అన్నారు

గుజరాత్‌తో బీహారును పోల్చరాదని గుజరాత్‌లో మెజారిటీ శాసన సభ్యులు రాజీనామా చేశారని అన్నారు

ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సందర్భంలో మెజారిటీ కాంగ్రెసు శాసన సభ్యులు రాజీనామా యిచ్చిన విషయం ఒక విలేకరి ప్రస్తావించగా, అప్పటి అసాధారణ పరిస్థితిలో రాజీనామా లిచ్చినా ఆ తరువాత వాటిపై వారు పట్టుబట్ల లేదని అన్నారు.

బందోబస్తు సమస్యను పరిష్కరించడమని అన్నారు.

ప్రభుత్వం అగ్రనాయకులతో చర్చల సందర్భంలో బీహార్‌లో ఏవైనా పెద్ద లోపాలు చూపించినట్టయితే, వాటిని సరిదిద్దవచ్చు. ని అన్నారు.

ఎన్నికల పద్ధతి సంస్కరణ

ఎన్నికల సంస్కరణలపై అస్పష్టమైన భావనలు వినవస్తున్నాయి. దీనికి సమాధానం కనుగొనడం కష్టమైన ప్రతిపాదనని అన్నారు. ఎన్నికల పద్ధతిలో అక్రమాలు జరిగినట్టు స్పష్టంగా పేర్కొంటే దానికి పరిష్కారం కనుగొనవచ్చునని అన్నారు

శాసనసభ్యుల సభ్యత్వం రద్దుచేసే "రికాల్" పద్ధతి, గురించి రాజ్యాంగం రచన సందర్భంలో శ్రీ బి. ఎన్. రావు, డాక్టర్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి వారు పరిశీలించి ఇండియా వంటి పెద్ద దేశంలో అది సాధ్యపడదని నిర్ణయించారని అన్నారు.

ఎన్నికలలో డబ్బును వాడకం తగ్గించడం గురించి చర్చించవచ్చునని ప్రధాని అన్నారని వివరించారు పార్టీలకు కంపెనీల రూపమ్ము విరాళంగా యివ్వడంపై అంక్షలు విధించడంవంటి సమస్యలను చర్చించవచ్చునని అన్నారు

ఇటీవల జయప్రకాశ్ నారాయణ్‌తో ప్రధాని సంప్రతింపులు జరిపారు గురించి ప్రస్తావించి ఈ విషయంలో ప్రధాని చొరవ తీసుకొన్నారని అన్నారు

ప్రభుత్వం ప్రతిష్టకు ప్రాముఖ్యతనివ్వడం లేదని ఈ విషయం స్పష్టపరస్తున్నదని అన్నారు.

నూతన కేంద్ర హోమ్ మంత్రిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో సంప్రతింపులు ప్రారంభించగలరా అని ప్రశ్నించగా "నాకులేని వ్యక్తిత్వాన్ని ఆపాదించుకుని వ్యవహరించదలాంను" అని అన్నారు

విద్యా సంస్కరణలు

విద్యా వ్యవస్థను సంస్కరించాలని ఎదుర్కొంటుంది. ప్రజా నాయకులు అభిప్రాయపడ్డారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు ఈ విషయంలో శ్రీ నారాయణ్ కూడా గణనీయంగా దోహదం చేయగలరని అన్నారు.

1967 నుంచి బీహార్‌లో వాలుగు పర్యాయాలు ఎన్నికలు జరిగాయని, అయినప్పటికి పరిస్థితి మారలేదని అన్నారు.

ఘనస్వాగతం

విమానాశ్రయంలో శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ఘనస్వాగతం లభించింది.

కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, కర్మ కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డితోపాటు వచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆయన అనుచరులు పేలాది పూలమాలలు వేశారు.

సంతోలూ సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందినట్టు గాంగ్టక్ వార్త.

రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్లలో కొన్ని లోపాలు

విశాఖపట్నం, నవంబరు 7— ఆంధ్రప్రదేశ్‌లోని పాడేరు గిరిజన సమితిలో నాలుగు ఇరిగేషన్ చెరువులకు 32.5 చదరపు మీటర్ల విస్తీర్ణం గచ్చుచేసినట్టుగా అధికారులవద్ద వున్న రికార్డులు తెలుపుతుండగా వాస్తవానికి కేవలం 22 చదరపు మీటర్ల విస్తీర్ణం మాత్రమే గచ్చుచేయడం జరిగింది

1973—74 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లెక్కల విషయంలో భారత ప్రభుత్వం కంట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదికలో పేర్కొన్న పరస్పర విరుద్ధం వున్న' అంశాలలో ఇది ఒకటి ఈ నివేదికను ఇటీవలే రాష్ట్ర శాసనసభ ముందు వుంచడం జరిగింది.

అలాగే పాడేరు, అడ్డంగల సమితులలో పనస రోడ్డు పొడవు 1183 మీటర్లు కాగా. 1836 మీటర్ల పొడవు వున్నట్టు రికార్డులు తెలుపుతున్నాయి

పునాదులలో ఎర్త్ వర్క్ కొలతలు తీసుకొనడం, పునాదులను ఇసుకతో నింపడం, పునాదిలో కాంక్రీటు వేయడం, పైన నిర్మాణాలు అన్నీ ఒకరోజునే జరిగినట్టు వరరామచంద్రాపురం, పాడేరు, అంగరాజు, మాదుగుల అడ్డతీగల సమితులలో మెజర్ మెంట్ బుక్కులు వున్నాయి.

విశాఖపట్నం ఎజెన్సీ ప్రాంతంలో రెండు రోడ్లను కొత్తగా నిర్మించినట్టు పేర్కొన్నారు 1971—72. తరువాత ఆ రోడ్లపై సుమారు లక్ష రూపాయలు ఖర్చుచేసినట్టు చూపించారు అయితే ఈ రోడ్లు 1970 వ సంవత్సరంకంటే ముందు కూడా వున్నాయని ఆ నివేదిక పేర్కొన్నది.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణం తథ్యం: నెల్లూరు ప్రజలకు మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, నవంబరు 7— సోమశిల ప్రాజెక్టు నిర్మాణం తథ్యమని ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు పెట్టుకోనవసరం లేదని నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఇటీవల ఇక్కడకు 56 కిలోమీటర్ల దూరంలోని ఆత్మకూరు బహిరంగ సభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు ఈ ప్రాజెక్టును వచ్చేసంవత్సరం ఎప్పుడు మంత్రి శంకుస్థాపన చేసే అవకాశం వున్నదని ఆయన చెప్పారు

కోలగట్ల పిరమను, కొండమీది కొండూరు సంగం గ్రామాలలో 5000 ఎకరాలు అదనంగా సాగులోకి రాగల విధంగా వీటి కాల్వను వాసిలిగ్రామం చెరువుకు మళ్ళించారు. వాసిలి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆయన సమాధానమిస్తూ ఈ కాల్వ గురించి ఇప్పటికే ఎరిశీలనచేసి లాభదాయకం కావని తదనుగుణంగా జరిగిందని శ్రీ వెంకటరెడ్డి చెప్పారు

అయితే ఆ ప్రాంతానికి ఇది ఒక్కటే నీటి సమస్యకు కల్పించే ఎత్తకం కనుక దీనిని తిరిగి ఎరిశీలించవలసిందిగా ఆదేశించవలసిందని మంత్రి హామీ యిచ్చారు

సభకు శాసనసభ్యుడు శ్రీ కంచర్ల శ్రీహరినాయుడు అధ్యక్షత వహించారు పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. కామాక్షయ్య, పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రమణారెడ్డి, వావూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం ఆదినారాయణరెడ్డి పసంగించారు

ఆత్మకూరు ఎంపీపీ సమితి అధ్యక్షుడు శ్రీ ఏ పి కృష్ణారెడ్డి తొలుత స్వాగతం పలికారు

అంతకుముందు మంత్రి వాసిలి అన్న సముద్ర పేట గ్రామాలలో పలిలో ప్రసంగించారు బుచ్చి సమితి ప్రాంతంలోని పేనుబల్లి గ్రామాన్ని మంత్రి సందర్శించారు. ఆత్మకూరు వెళ్ళే దారిలో పెరమను, వెంగంపల్లె, నెల్లూరుపల్లె మున్నగు రోడ్లు త్రవ్వి గ్రామాల రైతులు మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు

నెల్లూరు పి. డబ్ల్యు డి వర్కింగ్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. వి. రెడ్డి, ఎగిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ పి రంగారెడ్డి, శ్రీ ఎం వెంకట్రామిరెడ్డి శ్రీ ఇబ్రహీం, ఆలీ మున్నగు అధికారులు శాసనసభ్యుడు శ్రీ డి. చెంచురామయ్య తదితర అనధికార ప్రముఖులు మంత్రి వెంట పర్యటనలో పాల్గొన్నారు.

"రెండు సెకండ్ క్లాస్‌లో మంత్రిగారు ప్రయాణం చేశారట!"

"అలవాటు కొద్దీ ఏదన్నా ఉపన్యాసంకూడా ఇచ్చారా?"

శ్రీ జె. పి. తో తిరిగి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సుముఖత

అయితే, గఫూర్ బ్రదర్స్‌కు వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబరు 7— సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో సంప్రతింపులకు ప్రభుత్వం సర్వదా సిద్ధంగా వున్నప్పటికి, గఫూర్ మంత్రివర్గం బర్తరఫ్ లేదా బీహార్ అసెంబ్లీ సస్పెన్షన్ ప్రతిపాదనను కేంద్రం ఎన్నటికి అంగీకరించే అవకాశంలేదని అంటున్నారు

అధికార వర్గాల ద్వారా ఈ వైఖరి వెల్లడయింది సంప్రతింపులకు నిర్దిష్టమైన ప్రతిపాదన చేసి ముందు మాత్రమే తమ వైఖరిని వ్యక్తపరచగలమని అధికార వర్గాలు స్పష్టం చేశారు.

బీహార్ పరిస్థితిపై ప్రధాని పెక్కుమంది బీహార్ కాంగ్రెసు నాయకుల వ్యక్తిగతాభిప్రాయాలనుకూడా విన్నారు బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సీతారామ్ కేసరి శ్రీ రామ్ లఖన్ సింగ్ యాదవ్ శ్రీ బి ఆర్ భగత్ శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ ఎమ్ అభిప్రాయాలను ప్రధానికి వివరించారు

శ్రీ నారాయణ్ ఉద్యమానికి వ్యతిరేకంగా వచ్చే వదవ తేదీన రాష్ట్రబంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగింది అని ప్రశ్నించగా "నాకులేని వ్యక్తిత్వాన్ని ఆపాదించుకుని వ్యవహరించదలాంను" అని అన్నారు

విద్యా సంస్కరణలు

విద్యా వ్యవస్థను సంస్కరించాలని ఎదుర్కొంటుంది. ప్రజా నాయకులు అభిప్రాయపడ్డారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు ఈ విషయంలో శ్రీ నారాయణ్ కూడా గణనీయంగా దోహదం చేయగలరని అన్నారు.

1967 నుంచి బీహార్‌లో వాలుగు పర్యాయాలు ఎన్నికలు జరిగాయని, అయినప్పటికి పరిస్థితి మారలేదని అన్నారు.

ఘనస్వాగతం

విమానాశ్రయంలో శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ఘనస్వాగతం లభించింది.

కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, కర్మ కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డితోపాటు వచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆయన అనుచరులు పేలాది పూలమాలలు వేశారు.

కాశ్మీర్‌లో రాజకీయంగా ప్రాథమికమైనమార్పులు

అబ్దుల్లా ముఖ్యమంత్రి కాగల అవకాశం

శ్రీనగర్, నవంబర్ 7 — ప్రధాని ఇందిరా గాంధి ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి పైలెసైంట్ ప్రముఖ నాయకులు శ్రీ మిర్జా అఫ్జల్ బేగ్‌ల మధ్య ఇటీవల విజయవంతంగా జరిగిన సంప్రతింపుల దృష్ట్యా కాశ్మీర్ భావి పరిణామాలలో ప్రాథమిక రాజకీయ మార్పులు సంభవించగల భావిస్తున్నారు.

ఉర్దూ వార పత్రిక "అయిన్ లో ఇండిపెండెంట్ పార్లమెంటు సభ్యులు శ్రీ షమీమ్ అహ్మద్ షమీమ్ వ్రాసిన వ్యాసంలో ఈ విషయం వెల్లడయింది.

అధ్యక్షభవిలో రాష్ట్రంలో నూతన బాధ్యతలను స్వీకరించవలసిందిగా షేక్ అబ్దుల్లాను కోరవచ్చునని ఆ వ్యాసంలో తెలిపారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ కాసిం బైదొలగగలరని. శాసనసభ నాయకునిగా శ్రీ షేక్ అబ్దుల్లా ఎన్నికకాగలరని తెలిపారు

అధికారం దిల్లీకి ఇంకా తేదీ నిర్ణయం కాలేదని. ఎరిపాలనా బాధ్యతను స్వీకరించడానికి ముందుగా తన సహచరులతో షేక్ అబ్దుల్లా చర్చించవచ్చునని అంటున్నారు.

ఢిల్లీవద్ద విమాన ప్రమాదం

పైలట్ మృతి

న్యూఢిల్లీ, నవంబరు 7— ఒకే ఇంజను గల చిన్నతరహా విమానం ప్రమాదానికి గురవుతుండగా నేటి ఉదయం సఫ్దర్‌జంగ్ విమానాశ్రయంవద్ద కూలిపోయి ది పైలట్ మృతి చెందారు.

ఆ విమానం నేటి ఉదయం సుమారు 10.30 గంటలకు కూలిపోయింది

యుగోస్లావియా విమానం "ఉట్వ" బయలుదేరిన కొద్దిసేపటికి సుమారు 500 మీటర్ల ఎత్తునుంచి కూలిపోయింది త్రికి తీసుకెళ్తుండగా పైలట్ చెందారు.

పెట్రోల్ కొనుగోలు

ఇండియాకు 54.50 కోట్ల డాలర్ల సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 7— పెట్రోల్ కొనుగోలు నిమిత్తం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థనుంచి ఇండియాతో సహా 26 దేశాలు క్రిందటి అక్టోబర్ ఆఖరునాటికి 8452.3 లక్షల డాలర్ ఎస్ డి ఆర్.ల మేరకు ఆర్థిక సహాయం లభించింది. ఇందులో ఇండియాకు మంజూరైన మొత్తం 2000 లక్షల ఎస్ డి.ఆర్.లు.

1974లో పెట్రోల్ కొనుగోలు నిమిత్తం ప్రత్యేక సహాయం చేయడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ మొత్తం దాదాపు 800 కోట్ల ఎస్ డి.ఆర్.ల మేరకు ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించింది. ఒక్కొక్క ఎస్ డి ఆర్. 1971లో డిలాక్యయేషన్ జరిగకముందు వున్న డాలర్ విలువతో సమానం

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థనుంచి ఇండియా 1974 ఫిబ్రవరి మే మాసాల మధ్య మొత్తం 357 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయాన్ని స్వీకరించింది. ఇందులో పెట్రోల్ కొనుగోలు నిమిత్తం ఇండియాకు లభించిన మొత్తం సుమారు 180 కోట్ల రూపాయలు. ఇండియా ప్రస్తుత సంవత్సరంలో ప్రపంచ ద్రవ్య సంస్థనుంచి మొత్తం 537 కోట్ల రూపాయల మేరకు నిధులను స్వీకరించగలదని భావిస్తున్నారు

కెప్టెన్ డి. ఎస్ మాథుర్ నవంబర్ నెలలో తేదీన ఇండియన్ పైలట్స్ గిల్డు ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేసినట్టు బొంబాయి వార్త.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణం తథ్యం: నెల్లూరు ప్రజలకు మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, నవంబరు 7— సోమశిల ప్రాజెక్టు నిర్మాణం తథ్యమని ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు పెట్టుకోనవసరం లేదని నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఇటీవల ఇక్కడకు 56 కిలోమీటర్ల దూరంలోని ఆత్మకూరు బహిరంగ సభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు ఈ ప్రాజెక్టును వచ్చేసంవత్సరం ఎప్పుడు మంత్రి శంకుస్థాపన చేసే అవకాశం వున్నదని ఆయన చెప్పారు

కోలగట్ల పిరమను, కొండమీది కొండూరు సంగం గ్రామాలలో 5000 ఎకరాలు అదనంగా సాగులోకి రాగల విధంగా వీటి కాల్వను వాసిలిగ్రామం చెరువుకు మళ్ళించారు. వాసిలి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆయన సమాధానమిస్తూ ఈ కాల్వ గురించి ఇప్పటికే ఎరిశీలనచేసి లాభదాయకం కావని తదనుగుణంగా జరిగిందని శ్రీ వెంకటరెడ్డి చెప్పారు

అయితే ఆ ప్రాంతానికి ఇది ఒక్కటే నీటి సమస్యకు కల్పించే ఎత్తకం కనుక దీనిని తిరిగి ఎరిశీలించవలసిందిగా ఆదేశించవలసిందని మంత్రి హామీ యిచ్చారు

సభకు శాసనసభ్యుడు శ్రీ కంచర్ల శ్రీహరినాయుడు అధ్యక్షత వహించారు పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. కామాక్షయ్య, పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రమణారెడ్డి, వావూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం ఆదినారాయణరెడ్డి పసంగించారు

ఆత్మకూరు ఎంపీపీ సమితి అధ్యక్షుడు శ్రీ ఏ పి కృష్ణారెడ్డి తొలుత స్వాగతం పలికారు

అంతకుముందు మంత్రి వాసిలి అన్న సముద్ర పేట గ్రామాలలో పలిలో ప్రసంగించారు బుచ్చి సమితి ప్రాంతంలోని పేనుబల్లి గ్రామాన్ని మంత్రి సందర్శించారు. ఆత్మకూరు వెళ్ళే దారిలో పెరమను, వెంగంపల్లె, నెల్లూరుపల్లె మున్నగు రోడ్లు త్రవ్వి గ్రామాల రైతులు మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు

నెల్లూరు పి. డబ్ల్యు డి వర్కింగ్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. వి. రెడ్డి, ఎగిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ పి రంగారెడ్డి, శ్రీ ఎం వెంకట్రామిరెడ్డి శ్రీ ఇబ్రహీం, ఆలీ మున్నగు అధికారులు. శాసనసభ్యుడు శ్రీ డి. చెంచురామయ్య తదితర అనధికార ప్రముఖులు మంత్రి వెంట పర్యటనలో పాల్గొన్నారు.

పకాశం జిల్లాలో 10 వేల టన్నుల ఎరువుల కొరత

—అపరాలు వేసిన రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు — ప్రకాశం జిల్లాలో జొన్న, వరి దినియాలు మొదలైన పైర్లను సాగుచేసిన రైతులు ఇటు ప్రభుత్వం పద్దకాని, అటు ఎయిదేటు మార్కెట్టులో కాని రసాయనిక ఎరువులు దొరకక తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు.

ఈ సంవత్సరం ప్రభుత్వంవారు సక్రమం రైతులందరికి ఎరువులు సరఫరా చేయవలసినవే వుద్దేశంతో కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టారు ఈ ఎరువులు ప్రతి దొరపొగాకు, మిర్చి వంటి పైర్లకు ప్రభుత్వంవారు సరఫరాచేసిన హైబ్రిడ్ జొన్న పప్పు వంటి పైర్లకే సరఫరా చేస్తున్నారు కాని రైతు సంయంగాదాని విత్తనంకొని వేసే జొన్న, వరిగ మొదలైన పైర్లకు ఇవ్వడం లేదు

ఎరువులన్నీ ప్రభుత్వం అధీనంలో వుండడంతో బయట ఎక్కడా దొరకడంలేదు

జిల్లాలో 1,80 వేల ఎకరాలలో జొన్న, 82 వేల ఎకరాలలో వరిగపైరును వేసినట్టు అధికారయుతంగా తెలుస్తున్నది. అయితే, అనధికారంగా మూడు లక్షల ఎకరాలలో వరిగ జొన్నపైర్లు వేసినట్టు అంచనా

అధికారులు ప్రస్తుతం తమ వద్ద గిడ్డంగులలో ఏడు వేల టన్నులు ఎరువుల నిల్వ కలదని అది ప్రస్తుతం వరి ఎందుకు కూడా చాలదని. జిల్లాకు సరఫరా చేయవలసివున్న 'స్పెరీ' కంపెనీ ఎరువు వది వేల టన్నులు ఆగిపోయి సరఫరా అయే మాదనలు కూడా కానరావడం లేదని. మిగిలిన ఎరువుల కంపెనీలు సరిగా పని చేయనందున కావలసినంత ఎరువు జిల్లాకు లభ్యమయే పరిస్థితులు లేవని తెలుపుతున్నారు.

వరిగ, జొన్న పైర్లకు కూడా ఎరువులను సరఫరా చేయవలసినట్లే జిల్లాకు అదనంగా కనీసం మరి పదివేల టన్నుల ఎరువులు సరఫరా కావలసి వున్నదని. అలా సరఫరా అయితేనే ఈ పైర్లకు సరఫరా చేసే అవకాశం కలదని వారు అంటున్నారు.

దొంగ లెక్కలతో 20 లక్షలు మోసం: బ్యాంకు మేనేజరు, అకౌంటెంట్ అరెస్టు

బొంబాయి, నవంబర్ 7 — ఇరవై లక్షల రూపాయల మేరకు మోసం జరిగిన ఒక ఘటనతో సంబంధం వున్నదనే ఆరోపణపై నగరంలోని ఒక బ్యాంకు మేనేజరు అకౌంటెంట్ ఒక ఖాతాదారు లను అరెస్టు చేశారు

ఈ సంవత్సరం ఎప్రిల్ జూన్ మాసాల మధ్యకాలంలో నకిలీ లెక్కల సృష్టి ద్వారా 20 లక్షలకు వర్ధమాన్ కో ఆపరేటివ్ బ్యాంకును మోసం చేశారు మేనేజరు బంధ్రా కాలనీ నివాసి షా, అకౌంటెంట్ అసిస్ట్ కుమార్ రామ్‌లాల్ సుతారియా ఖాతాదారు హుంద్రా రాంచోడ్ లాల్ వైద్యపై నేరారోపణ జరిగింది.

ఖాతాదారుడైన వైద్య రెండుఇతర బ్యాంకులలో తనకున్న ఖాతాలనుంచి 25 చెక్కులను వర్ధమానబ్యాంకుకు వ్రాసి యివ్వగా ఆ చెక్కులను వైద్య ఖాతాలో జమచేసుకుని, 20 లక్షలరూపాయలతీసుకోవడానికి ఆయన మేనేజరు. అకౌంటెంట్ అనుమతించారని పోలీసులు చెప్పారు. కాగా వర్ధమాన్ బ్యాంకులో వైద్యకు అసలు డబ్బులేదట

బొంబాయి విహారార్థ సంరక్షణ ప్రత్యేక అధికారి వైద్యుడుపై వీరిని పోలీసులు నిర్బంధించారు.

డాక్టర్ ధర్మతేజ

ఢిల్లీనుంచి హైదరాబాద్ జైలుకు తరలింపు

హైదరాబాద్ నవంబర్ 7— జయంతి షిప్పింగ్ కంపెనీ వాటాల కేసులో ప్రస్తుతం మూడు సంవత్సరాల జైలుశిక్ష అనుభవిస్తున్న డాక్టర్ జయంతి ధర్మతేజను ఢిల్లీనుంచి గత నాల్గవతేదీన ఇక్కడి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యపరీక్ష చేసిన తరువాత డాక్టర్ తేజను జైలుకు తీసికెళ్ళారు

వచ్చే ఫిబ్రవరి నాటికి డాక్టర్ తేజ విడుదల అవుతారని భావిస్తున్నారు అప్పటికి ఆయన జైలు శిక్ష పూర్తి అవుతుంది.

మహారాష్ట్ర విద్యా మంత్రి రాజీనామా

బొంబాయి, నవంబరు 7— మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. ఎస్. నామ్‌జోషి తమ పదవికి రాజీనామా చేశారు రాజీనామా పత్రాన్ని ఆయన ఇక్కడి ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు సమర్పించారు.

తన రాజీనామాకు కారణమేదీ తెలియజేయలేదని శ్రీ నామ్‌జోషి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ చేయనుండగా ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగింది.

1974 నవంబర్ 8 శుక్రవారం	1974 నవంబర్ 9 శనివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బా॥ నవమి. పా॥ 4.43 మఘ. రా॥ 10.40 వర్జ్యం: మ॥ 11.31 నుంచి 1.00 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బా॥ దశమి: రా॥ 2.22 పుబ్బ- రా॥ 9.04 వర్జ్యం: సా॥ 6.08 లు తె॥ 8.50 లు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

విఫల చర్యలు

ఏదైనా ఒక చర్యకైకొనడానికి ముందు సావధానంగా దాని అనుపానులు ఆలోచించాలి సాధకబాధకాలు పరిశీలించాలి. ఆ చర్య లోపరహితంగా వుండేటట్టు జాగ్రత్తపడాలి. లేకపోతే, నగుబాట్ల పాలుకాక తప్పదు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల విషయంలో ఇప్పుడు ఇంతే జరుగుతున్నది. దొంగరవాణా, తదితర ఆర్థిక నేరాలు చేసిన వారుగా అనుమానించిన పలువురిని ఇటీవల అవి అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశాయి. వీరిలో కొందరిని హైకోర్టులు పరమా విడుదల చేస్తున్నాయి.

ఇది ఆందోళనకర విషయంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పరిగణిస్తున్నారు. దీన్ని "డేంజర్ సిగ్నల్" అని కూడా ఆయన వర్ణించారు. అయినప్పుడు దీన్ని వారించడానికి ఏమి చేయబోతున్నారు?

అరెస్టు అయిన వారిని హైకోర్టులు విడుదల చేయడానికి అంతరంగిక భద్రతా చట్టం కింద లోపాలు కారణం కావని ఆర్థిక మంత్రి చెప్పారు. అరెస్టు చేయడానికి చూపిస్తున్న కారణాలు సరిగా లేవని మాత్రమే కోర్టులు అభిప్రాయపడుతున్నట్టు ఆయన అంటున్నారు. ఇది నిజమే కావచ్చు, కాని, ఒక సందర్భంలో కాక పెక్కు సందర్భాలలో ఈ లోపం ఎందువల్ల జరుగుతున్నది?

దొంగ రవాణా వ్యాపారంవల్ల దేశానికి అపారనష్టం కలుగుతున్నదని తెలిసి కూడా ఈ నేరాలు చేస్తున్నవారిని చాలా కాలంగా ప్రభుత్వం ఉపేక్షించింది మరి ఉపేక్షించడానికి వీలులేని పరిస్థితిలో ఒక్కసారిగా చర్యలకు దిగింది. ఇందుకోసం అంతరంగిక భద్రతా చట్టాన్ని ఆదరాబాదరా సవరించింది. వెంటనే ఒక పెద్ద గాలిదుమారంవలె దొంగ రవాణా వ్యాపారస్తులను, ఇతర ఆర్థిక నేరస్తులను ఏరివేయడం ప్రారంభించింది. సుమారు వెలరోజులపాటు పెద్ద అట్టహాసంగా అరెస్టులు జరిగాయి. ఇందువల్ల ధరలు తగ్గిపోతున్నవని కూడా ప్రభుత్వం జబ్బలు చరచుకున్నది. తీరా ఇప్పుడు ఒక్కొక్క నిర్బంధితుడే విడుదల కావడం చూసి నిస్సహాయంగా ఆంబోతు మాత్రం వెల్లడిస్తున్నది.

అంతరంగిక - భద్రతాచట్టం క్రింద ఇకపై నేరాలు చేయగలరని అనుమానించిన వారినే అరెస్టు చేయవచ్చుగాని, ఇదివరకే నేరాలు చేసినవారిని నిర్బంధించరాదని ఒక హైకోర్టు ఒక సందర్భంలో తీర్పు ఇచ్చింది. ఇది చట్టంలోని లోపం కాదా? ఈ లోపానికి అవకాశం లేని విధంగా చట్టం సవరణ ఎందుకు జరగలేదు?

మరికొన్ని సందర్భాలలో అరెస్టు చేయడానికి ప్రభుత్వాలు చూపించిన కారణాలు సమర్థనీయంగా లేవని హైకోర్టులు తీర్పు చెప్పాయి. మొన్న గుజరాత్ హైకోర్టు ఇద్దరు పెండి వ్యాపారస్తులను విడుదల చేస్తూ ప్రభుత్వాన్ని చాలా తీవ్రంగా మందలించింది కూడా. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇద్దరు మందుల వర్తకులను విడుదల చేస్తూ, వారి వద్దగల మందుల నిల్వలు సక్రమమైనవేనని తీర్పు చెప్పింది.

అక్రమ వ్యాపారస్తులన్న అనుమానంపై ఎవరినైనా నిర్బంధించినప్పుడు, అందుకు సరైన కారణాలను చూపగలగాలి. లేదా, అలా చూపగలిగేవరకు వేచివుండాలి. తొందరపడి ఏదో ఘనకార్యం చేస్తున్నామని ప్రజలకు చూపించడానికి చర్యలు గైకొన్నప్పుడు, వాటిని న్యాయస్థానాలు తిరస్కరిస్తే సగుబాట్ల పాలయ్యేదెవరు? ప్రభుత్వమే కాదా?

ఆలోచనకు వ్యవధిలేకపోయిందని ప్రభుత్వం తన్నుతాను సమర్థించుకొనడానికి వీలు లేదు. ఏడాదికి నాలుగైదు వందల కోట్ల మేరకు ఏళ్ల తరబడి దొంగరవాణా వ్యాపారం జరుగుతున్నది. అది చేస్తున్నవారు కోటికి పడగలెత్తినట్టు, బినామీ లావాదేవీలు చేస్తున్నట్టు, రాజకీయ ప్రాబల్యంకూడా సంపాదించినట్టు ప్రభుత్వానికి తెలుసు. అయినా, వారిపై ఇంతవరకు లోపరహితంగా కేసులు పెట్టడంలో విఫలమైంది. ఇది అసమర్థతకు పరాకాష్ఠ.

చోగ్యాల్ తొలగింపునకై ప్రధానికి దోర్జి విజ్ఞప్తి

ఓపికపట్టవలసినదని శ్రీమతి ఇందిర సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 6— చోగ్యాల్ చైనాతో మంతనాలు జరుపుతున్నారని, సిక్కింలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చడానికి ఎత్తకం ప్రచారం ప్రయత్నిస్తున్నదని సిక్కిం ముఖ్యమంత్రి దోర్జి నేడు ప్రధాని ఇందిరకు ఫిర్యాదుచేశారు.

ఎవరికో అరగంటసేపు సంభాషణలు జరిపిన అనంతరం విలేకరులతో దోర్జి మాట్లాడుతూ, తక్షణమే చోగ్యాల్‌ను తొలగించవలసిన కోరికట్టు చెప్పాడు

తొందరపడవలదని, చోగ్యాల్ తన వైఖరిని మార్చుకొని రాజ్యాంగబద్ధమైన పాత్ర నిర్వర్తించగలన్న విశ్వాసం ధారత ప్రభుత్వానికి కలదని ఆమె చెప్పినట్టుగా కూడా దోర్జి పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, రాచరికం కొనసాగించడానికి యంత్రాంగంలో చోగ్యాల్ అనుకూలుడు ప్రయత్నిస్తున్నారని, వారిని బహిష్కరించడానికి, తాను గ్యాంగ్టక్ చేరగానే సిక్కిం పాలనా యంత్రాంగంలో పెద్ద మార్పులకై ఆలోచిస్తున్నట్టు కూడా ప్రకటించారు

'వంద రూపాయల నోట్ల రద్దు'

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 6 — గుర్తరహిత అరికట్టేందుకు వంద రూపాయల నోట్లను రద్దు చేయాలని కడచిననెల 27, 28 తేదీలలో ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

పన్నుల బకాయిల వసూలు, రూపాయి సర్టిఫికేటు రణలు సక్రమంగా అమలు జరపడం, సక్రమమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ, అక్రమ నిల్వదార్లు, అక్రమ లాభార్జనపడ్డవారు ఋణాలు అందని రీతిలో బ్యాంకుల పరపతి విధానంలో మార్పులు జరపడం మున్నగునవి అమలు జరపాలన్న కార్యవర్గం ఇతర కోర్కెలు.

ఖండిత హస్తం వెనుక ముఠా

మద్రాసు, నవంబరు 6— కొలిదిరోజులక్రితం ఇక్కడ ఎగ్మూర్‌లో కృష్ణమూర్తి అనే వ్యక్తికి పార్సిల్‌లో ఖండిత హస్తం పంపడానికి బెదిరించడమ్ము తీసుకొనే ముఠా కారణమని అంటున్నారు.

ఖండింపబడిన హస్తంతో పార్సిల్ పంపడానికి కారణమని చెప్పబడుతున్న ముఠా శ్రీ కృష్ణమూర్తికి ఒక ఆకాశరామన్న ఉత్తరం వ్రాసిందట.

శ్రీ కృష్ణమూర్తి బ్యాంకింగ్ వ్యాపారస్తుడు.

వెంటనే 15 వేల రూపాయలు పంపించవలసిందని. లేకపోతే "కుటుంబ సభ్యులలో ఎవరో ఒకరి హత్య"ను చూడవలసివస్తుందని ఆ ముఠా బెదిరిస్తూ లేఖ వ్రాసిందట

ఈ సంగతి పోలీసులకు చెప్పడానికి ఎలాంటి ప్రయత్నం జరిగినా ప్రతీకారం తీర్చుకొనగలమనికూడా హెచ్చరించింది.

ఇటీవల హత్య గావింపబడిన వ్యక్తికి చెందిన చేతినే పార్సిల్‌లో పంపించినట్టు ఆ ముఠా ఉత్తరంలో పేర్కొన్నది.

ఈ ముఠా ఇదివరకు తనను చాలా సార్లు బెదిరించిందని ఉత్తరం అందుకొన్న శ్రీ కృష్ణమూర్తి తెలియజేశారు.

ఇండియా, రష్యా సంబంధాలు

ఆంద్రీ గ్రోమికో వివరణ

మాస్కో, నవంబర్ 6— భారత, రష్యాలమధ్య పరస్పర సహకారం సంబంధాలు ఎటిష్టం కావడానికి, అభివృద్ధి చెందడానికి సోవియెట్ యూనియన్ చేయగలిగినదంతా చేయగలదని సోవియెట్ విదేశాంగ మంత్రి గ్రోమికో నేడు ప్రకటించారు.

అక్టోబరు మహావిప్లవం 57 వ వార్షికోత్సవం సందర్భంగా క్రెమ్లిన్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

ఉభయదేశాల మధ్య సన్నిహిత మైత్రీ సంబంధాలు ఆసియాలో శాంతియుత పరిస్థితులకు ముఖ్యమైన అంశంగా రూపొందిన పని. రెండుదేశాల మధ్య సహకార పరిధి విశాలమైనదని అన్నారు.

ఉపఖండంలో సాధారణ పరిస్థితి గురించి గ్రోమికో ప్రస్తావించినప్పుడు హర్షధ్వానాలు చేశారు ఇండో-సోవియెట్ సహకారానికి ప్రపంచంలో అత్యధిక ప్రాధాన్యత కలదని ఆయన అన్నారు

ఈ సభకు హాజరైనవారిలో సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, ప్రధాని కోసిగిన్, ప్రెసిడెంట్ పోడ్గోర్నీ ప్రభృతులు వున్నారు.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఎత్తిన జర్మనీతో సంబంధాలకు సోవియెట్ యూనియన్ సిద్ధంగా వున్నదని శ్రీ గ్రోమికో చెప్పారు

యూరప్, అంతర్జాతీయ శాంతి సాధనలో సోవియెట్ యూనియన్, ఫ్రాన్సుల మధ్య సామరస్యం ప్రముఖ పాత్ర నిర్వహించగలదని ఆయన చెప్పారు. డిసెంబర్ అయిదు నుంచి పదవ తేదీవరకు బ్రెజ్నెవ్ ఫ్రాన్స్ పర్యటించగలరని ఆ సందర్భంలో రెండు దేశాలమధ్య సంబంధాలు మరింత బలపడగలవని గ్రోమికో ఉద్ఘాటించారు.

జర్మనీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ స్వతంత్ర రాజ్యాంగా నిలబడేటట్టు చేయడం సోషలిస్టు రాజ్యాలు సాధించిన ఘనవిజయాలలో ఒకటని ఆయన అన్నారు.

సాధ్యమైనంత త్వరగా యూరోపియన్ భద్రతా మహాసభను ఏర్పాటుచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు

ఆహార భద్రతా మండలి ఏర్పాటు

రోమ్ సభలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

రోమ్, నవంబర్ 6—ప్రపంచ ఆహార విధానాన్ని రూపొందించడానికి, దాని అమలుపైఅజమాయిషీకిభద్రతామండలి పద్ధతిలో "ఆహార భద్రతామండలి"ని ఏర్పాటు చేయాలని నేడు భారతదేశం సూచించింది.

ఇక్కడ ప్రపంచ ఆహార మహాసభ రెండవ రోజు సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాట్లాడుతూ, ధాన్యం నిల్వలు, ఆహార ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ కిసింజర్ నిన్న చేసిన ప్రతిపాదనలపట్ల హర్షం వెలిబుచ్చారు.

అయినప్పటికీ, ప్రపంచ ఆహార విధానాన్ని రూపొందించడానికి, అది అమలు జరిగేటట్టు చూడడానికి రాజకీయ అధికార సంస్థ వుండాలని ఆయన చెప్పారు.

విద్యార్థి పరిషత్ మహాసభకు 600 మంది ప్రతినిధులు

విజయవాడ, నవంబరు 6—బొంబాయిలో నవంబరు 8, 9, 10 తేదీలలో జరిగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు మహాసభలో రాష్ట్రంనుంచి ఆరు వందలమంది ప్రతినిధులు నేడు బయలుదేరి వెళ్ళినట్టు రాష్ట్ర శాఖ ఆఫీసు కార్యదర్శి తెలియజేశారు.

ఇంధనాలు

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 6 — గుర్తరహిత అరికట్టేందుకు వంద రూపాయల నోట్లను రద్దు చేయాలని కడచిననెల 27, 28 తేదీలలో ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

పన్నుల బకాయిల వసూలు, రూపాయి సర్టిఫికేటు రణలు సక్రమంగా అమలు జరపడం, సక్రమమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ, అక్రమ నిల్వదార్లు, అక్రమ లాభార్జనపడ్డవారు ఋణాలు అందని రీతిలో బ్యాంకుల పరపతి విధానంలో మార్పులు జరపడం మున్నగునవి అమలు జరపాలన్న కార్యవర్గం ఇతర కోర్కెలు.

శ్రీ కె. సి. పంత్‌కు తీవ్ర అస్వస్థత

రాణీఖేట్, నవంబరు 6— కేంద్ర ఎనర్జీ శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు నైనీతాల్‌పద్ద హఠాత్తుగా రక్తపుపోటు వచ్చి, జబ్బుచేసినట్టు ఇక్కడినుంచి ఫోను ద్వారా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. డాక్టర్ల సలహాపై ఆయనను నేటి ఉదయం రామ్‌పూర్ ఆస్పత్రిలో చేర్చారు.

సంసారం సుఖంగా వుండాలంటే...

న్యూఢిల్లీ, నవంబర్ 6—భార్యాభర్తల గుణగణాలు ఒకేవిధంగావుంటే వారిరువురు సంసారనౌకను సుఖంగా నడపగలరని అఖిలభారత ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల అయిదవ మహాసభలో నేడు నిర్ణయించారు

ప్రపంచంలో అందరు అనుకునే విధంగా కాకుండా భార్యాభర్తల వ్యక్తిత్వం పరస్పరం భిన్నంగా వుంటే వారి దాంపత్యం సంతోషకరంగా వుంటుందని కాన్పూర్‌లోని జి. ఎస్. వి. ఎమ్. మెడికల్ కాలేజికి చెందిన డాక్టర్ ఎస్ బి. సింగ్ అన్నారు.

భర్త సాధు స్వభావుడైతే భార్య దూకుడు మనిషిగా వుండాలని, దంపతులలో ఒకరు నరదా మనిషి అయితే మరొకరు చలాకితనం లేనివారు కావాలని డాక్టర్ సింగ్ అంటారు.

భార్యాభర్తలలో ఎవరు సాధువు ఎవరు దూకుడు మనిషి అన్నది సమస్య కాదు. సమస్య ఏమంటే ఇద్దరూ తొందరపాటు పనుమ్యులైనా, ఇద్దరూ సాధు స్వభావులైనా ఇద్దరి మధ్య గిల్లికజ్జాలు తప్పవట

భార్యకు అనుమానం, భర్తకు విశ్వాసంవుంటే ఆ దాంపత్యం ఆనందదాయకంగా వుంటుంది. అలాగే కఠిన మనస్కురాలైన భార్య, పెత్తనపు మనసున్న భర్తకూడా చక్కని దాంపత్య జీవితం గడుపుతారు

భార్యాభర్తలు ఇరువురు పరస్పరం నిత్య శంకితులైనపుడు లేదా కఠిన హృదయులు అయినా లేదా ఇద్దరూ దుబారాచేసే మనుషులు అయినా ఆ సంసారం ఎక్కువ కాలం సుఖంగా వుండదట.

తాను, తన సహవరిశోధకురాలు అలానిగిమ్ సంసారులకు సలహాలు ఇచ్చే సందర్భంలో జరిపిన సర్వేలో ఈ ఫలితాలు వచ్చినవని డాక్టర్ సింగ్ అన్నారు.

అమెరికా ప్రతినిధుల సభలో డెమొక్రాట్స్‌కు మూడింట రెండువంతుల మెజారిటీ

న్యూయార్క్, నవంబరు 7— అమెరికా ప్రతినిధుల సభ ఎన్నికలలో డెమొక్రాట్స్‌కు మూడింట రెండు వంతుల మెజారిటీ లభించింది. అంటే ప్రెసిడెంట్ వీటోను నిరోధించడానికి తగినంత మెజారిటీ డెమొక్రాట్స్‌కు వచ్చింది.

435 స్థానాలు గల ప్రతినిధుల సభలో తాజా ఫలితాలనుబట్టి డెమొక్రాట్స్ 291 స్థానాలు గెలుచునున్నారు. ఇంకా మూడు స్థానాలలో అనిశ్చితులో వున్నారు.

గవర్నర్ పదవులు

కాలిఫోర్నియా, న్యూయార్క్‌లతోసహా డెమొక్రాట్స్ ఇప్పటివరకు రిపబ్లికన్స్ నుంచి తొమ్మిది రాష్ట్రాల గవర్నర్ పదవులను గెలుచుకున్నారు.

కనెక్టికట్ రాష్ట్రం నుంచి తొలిసారిగా మహిళ గవర్నర్‌గా ఎన్నికైనారు. డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికైన శ్రీమతి ఎలాగ్రాసో వయస్సు 55 సంవత్సరాలు.

అమెరికా వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నెల్సన్ రాక్ ఫెలర్ రిపబ్లికన్ పార్టీ యంత్రాంగం న్యూయార్క్‌లో పూర్తిగా దెబ్బతిన్నది.

10 సంవత్సరాలపాటు న్యూయార్క్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా పనిచేసి రాక్‌ఫెలర్ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత గవర్నర్ పదవిని స్వీకరించిన నెల్సన్‌ను డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కారీ పది లక్షల ఓట్ల తేడాతో ఓడించారు. ఇక్కడ ఓటింగ్‌లో మొత్తం 25 లక్షలమంది పాల్గొన్నారు

కాలిఫోర్నియా నుంచి 36 సంవత్సరాల వయస్సుగల డెమొక్రాటిక్ అభ్యర్థి ఎడ్మండ్ బ్రౌన్ ఎన్నికైనారు.

న్యూయార్క్, కాలిఫోర్నియాలుగాక డెమొక్రాట్స్ మసాచ్యుసెట్స్, పెనెసీ కొలొరాడో, ఆరిజోన్, వ్యామింగ్, అరెగాన్ రాష్ట్రాలను కూడా రిపబ్లికన్‌ల నుంచి గెలుచుకున్నారు

రిపబ్లికన్స్ ఒకే ఒక రాష్ట్రాన్ని-దక్షిణ కరోలినా-మాత్రమే డెమొక్రాట్స్ నుంచి గెలుచుకొనగలిగారు.

మొత్తం 35 రాష్ట్రాల గవర్నర్ పదవులకు ఎన్నికలు జరుగగా 32 ఫలితాలు తెలిసాయి. ఇందులో 27 రాష్ట్రాల గవర్నర్ పదవులను డెమొక్రాట్స్ గెలుచుకొనగా రిపబ్లికన్‌లు నాలు గెలుచుకొన్నారు ఒక రాష్ట్రంలో ఇండిపెండెంట్ ఎన్నికైనారు రిపబ్లికన్ నష్టాలు ఏమి.

సెనేట్‌లో

సెనెట్‌లో కూడా డెమొక్రాట్స్ బలం పెరిగింది మొన్న జరిగిన ఎన్నికల అనంతరం సెనెట్‌లో డెమొక్రాట్స్ బలం 62 కాగా, రిపబ్లికన్స్ 38 మంది అంతకు ముందు డెమొక్రాట్స్‌కు 43, రిపబ్లికన్స్‌కు 32 స్థానాలు వుండేవి.

19 న రాష్ట్రపతి హైదరాబాద్ రాక

హైదరాబాద్, నవంబరు 6— రాష్ట్రపతి శ్రీ వఫ్రుద్దీన్ అలీ అహ్మద్ వచ్చే 17 వ తేదీన హైదరాబాద్ వస్తారు రాష్ట్రంలో ఆయన నాలుగు రోజులు వుంటారు 22 వ తేదీన ఆయన హైదరాబాద్‌నుంచి బెంగుళూరు బయలుదేరి వెడతారు

నవంబరు 10 న 'నిర్బంధ వ్యతిరేక దినం'

జనసంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 6—గత సోమవారంనాడు పాట్నాలో బీహార్ ప్రభుత్వం, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం "దాదుణ నిర్బంధం" అమలుజరిపినందుకు నిరసనగా నవంబరు 10వ తేదీన "నిర్బంధ వ్యతిరేక దినం" జరపవలసిందని దేశంలోని తన శాఖలన్నింటిని అఖిలభారతీయజనసంఘం ఆదేశించింది.

ఈ విషయాన్ని నేడిక్కడ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్ కె. అద్వానీ ప్రకటిస్తూ ఆ రోజున ప్రదర్శనలు, సభలు జరుపుతామని తెలియజేశారు.

హైదరాబాద్‌నుంచి సరాసరి టెలిఫోన్ సంబంధాలు

పెక్కు ప్రాంతాలను కలపనున్నట్టు మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7— అయిదవ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తపాలా, టెలికమ్యూనికేషన్ సౌకర్యాలను విస్తరించడానికి కేంద్రం ఆసక్తితో కూడిన చర్యలు తదూరు చేసిందని కేంద్ర కమ్యూనికేషన్లశాఖమంత్రి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నేడిక్కడ చెప్పారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ శర్మ, వచ్చేమార్చి నుంచి హైదరాబాద్ - బొంబాయి మధ్య పరావరి ట్రంకు డయలింగ్ ఎద్దు ప్రవేశపెట్టడం జరుగుతుందని వెల్లడించారు.

హైదరాబాద్ నుంచి గుంటూరు, బెంగుళూరు, నాగపూరులకు ట్రంక్ డయలింగ్ ఎద్దతిని 1975—76లో ప్రారంభించే అవకాశాలు వున్నాయి. 1977 నాటికి ఢిల్లీని ట్రంక్ డయలింగ్ ఎద్దతిలో హైదరాబాద్‌ను కలిపే అవకాశాలు వున్నాయి

దక్షిణ అమెరికాలోని సురినామ్‌కు టెలిఫోన్ ఎరికరాలను సప్లయి చేయడం ద్వారా ఇండియాకు కోటి 20 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని కేంద్ర మంత్రి శ్రీ ఎస్. డి శర్మ అన్నారు.

బ్రిటన్, న్యూజిలాండ్, బ్రెజిల్ లాంటి సంపన్న దేశాలతోపాటు వర్ధమానదేశాలకు టెలి కమ్యూనికేషన్ పరికరాలను ఎగుమతి చేస్తున్నట్టు పేర్కొన్నారు

హైద్రాబాద్, మద్రాసు ట్రంక్ డయలింగ్

హైదరాబాదు, నవంబరు 7—మద్రాసు లోప్ తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షాతో టెలిఫోన్‌లో మాట్లాడడం ద్వారా కేంద్ర హోమ్ మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి హైదరాబాద్, మద్రాసు ట్రంక్ డయలింగ్ పద్ధతికి నేడు ప్రారంభోత్సవం చేశారు

హైదరాబాదులోని 28000 మంది టెలిఫోన్ వినియోగదారులు మద్రాసులోని ఏ నంబరుకైనా టెలిఫోన్ చేయవచ్చు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ అధ్యక్షత వహించారు.

రాజమండ్రి మునిసిపల్ ఉద్యోగి బర్తరఫ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబర్ 7— ఆహార కర్తీనిరోధక చట్టంక్రింద పెట్టిన కేసులో అవకతవకగా వ్యవహరించిన రాజమండ్రి మునిసిపాలిటీ ఎడవ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. రామకృష్ణను మునిసిపల్ కమిషనర్ ఉన్న సస్పెండ్ చేశారు.

కర్తీ జరిగినట్టు హైదరాబాద్‌నుంచి నివేదిక వచ్చిన తరువాత నెలరోజులలోగా కోర్టులో దారిషీటు పెట్టలేదు,

కంచికచర్ల వెంకటసుబ్బయ్య అనే వర్తకుడు కర్తీ చేశాడు.

ఇది ఇలావుండగా మునిసిపల్ ఆఫీసు ప్రజారోగ్య విభాగంలో ఆహార కర్తీకి సంబంధించిన కొన్ని ఫైళ్ళు గల్లంతు అయినట్టు తెలుస్తున్నది.

అంతర్జాతీయ వార్తా సంస్థల పాక్షిక దృష్టి

సమితి వైజ్ఞానిక సంస్థ సమావేశంలో భారత సమాచారశాఖ మంత్రి శ్రీ గుజ్రాల్ ఆరోపణ

పారిస్, నవంబర్ 6— వర్తమాన దేశాల పరిస్థితిని వక్రీకరించి చూపుతున్నవని, భారత సమాచార శాఖ మంత్రి శ్రీ గుజ్రాల్ నేడు అయిదు పెద్ద అంతర్జాతీయ వార్తాసంస్థలపై ఆరోపణచేశారు.

నిన్న రాత్రి ఆయన ఇక్కడ సమితి వైజ్ఞానిక సంస్థ సమావేశంలో మాట్లాడుతూ ఈ వార్తా సంస్థలు వర్తమాన దేశాలపట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నవని నిమర్శించారు.

కడచిన నెల సమితి సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ ఇలాంటి ఆరోపణలే చేశారు.

శ్రీ గుజ్రాల్ ఇంకా ఇలా అన్నారు:

"మొత్తంమీద వర్తమానదేశాల సంపన్నదేశాలమధ్య వార్తలను పరస్పరం తెలియజేసుకొనే విధానంవల్ల పరస్పరం వాటిల్లే ప్రయోజనాలను స్వీకరించడానికి అగ్రరాజ్యాలు సిద్ధంగా లేనట్టు కన్పిస్తున్నది."

ఆగండి ఆగండి మీరు దండలు వేసేది స్మగ్లర్‌కి, మంత్రిగారు ఇక్కడున్నారు. ఇటు ఇటు!

పశ్చిమ మండలంచే వికెట్ నష్టంలేకుండా 23 పరుగులు

వెస్టిండీస్‌చే 333 స్కోరుతో డిక్లేర్

పూనా, నవంబర్ 7—వెస్టిండీస్‌జట్టుకు, పశ్చిమ మండలం జట్టుకు నేడిక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో ఆట ముగిసే వేళకు పశ్చిమ మండలంజట్టు వికెట్ నష్టం లేకుండా 23 పరుగులు చేసింది.

అంతకుముందు వెస్టిండీస్‌జట్టు అయిదు వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసి డిక్లేర్ చేసింది

టీ స్కోరు

పూనా, నవంబర్ 7 — వెస్టుఇండీస్-పశ్చిమ మండలం జట్లమధ్య నేడిక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో నేడు టీ విరామ సమయానికి వెస్టుఇండీస్ జట్టు అయిదు వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది.

లంచ్ స్కోరు

నేడు భోజన విరామ సమయానికి వెస్టుఇండీస్‌జట్టు పశ్చిమ మండలం జట్టుపై నాల్గు వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది.

లాండ్ 10 పరుగులతోను రిచర్డ్ ఒక పరుగుతోను బ్యాటింగ్ చేస్తున్నారు.

ఇండియాకు స్వీడన్‌చే లక్ష టన్నుల ఆహారధాన్యాలు

లండన్, నవంబర్ 6—భారతదేశానికి స్వీడన్ ఒకలక్ష టన్నుల ఆహారధాన్యాలు సప్లయి చేయవచ్చు

బ్రస్సెల్స్‌లోని భారత రాయబారి శ్రీ కె. బి. లాల్ ఇటీవల స్వీడిష్ ప్రభుత్వ అధికారులతో జరిపిన చర్చల ఫలితంగా ఈ అవకాశం ఏర్పడింది.

ఇదిలావుండగా, ఐరోపా ఆర్థిక మండలి భారతదేశానికి ఇవ్వడానికి అంగీకరించిన పది లక్షల టన్నులలోను రెండులక్షల టన్నుల ఆహారధాన్యాలలో మొదటి నౌక డిసెంబరు నెలలో వస్తుందని భావిస్తున్నారు. ఆ తరువాత వరుసగా క్రమబద్ధమైన వ్యవధిలో మిగిలిన ధాన్యం నౌకలలో వస్తుంది.

10 లక్షల టన్నుల ఆహారధాన్యాలలో ఎదు లక్షల టన్నులు వ్యాపార పరంగా సప్లయి చేస్తారు. ఈ నెలాఖరులో ఈ మొత్తం ఒప్పందాన్ని మంత్రిమండలి రూపొందిస్తుందని భావిస్తున్నారు.

సహకార మంత్రి కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 7— సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నవంబరు 11 వ తేదీన మహబూబ్‌నగర్ పెద్దకొత్తపల్లి తరువాత ఆత్మకూరులో ఆత్మకూరు భూమిపనభాన్యాలు కొత్త భవనానికి శంకుస్థాపన చేస్తారు.

'మిశ్రమ మంత్రివర్గ సంక్షోభానికి తోడ్పడకూడదు'

కేరళ ముస్లింలీగ్ నిర్ణయం

కోజికోడ్, నవంబర్ 6—రాష్ట్రంలోని మిశ్రమ మంత్రివర్గ సంక్షోభానికి దారితీసే ఏ చర్యకు, కనీసం ప్రస్తుతానికి తలపడకూడదని కేరళ ముస్లింలీగ్ కార్యవర్గం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఆరు గంటలపాటు జరిగిన కార్యవర్గం సమావేశానంతరం రాష్ట్ర లీగ్ అధ్యక్షుడు శ్రీ తంగల్ ఇండియన్ ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సీహెచ్ మహ్మద్ కోయా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని సాధారణ రాజకీయ పరిస్థితిని గురించి తీవ్రఆహార సంక్షోభాన్ని గురించి చర్చించినట్టు చెప్పారు.

కాంగ్రెసుతో చేరిన సంబంధాలనుకూడా కార్యవర్గం చర్చించినట్టు తెలుస్తున్నది అయితే, చర్చల వివరాలను తెలియజేయడానికి శ్రీ తంగల్, శ్రీ కోయా నిరాకరించారు.

హైదరాబాదు సినిమా లేఖ

చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి

హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమాభివృద్ధికై పది సంవత్సరాల క్రితం చిత్ర పరిశ్రమ ప్రముఖులు ప్రభుత్వానికి విన్నవించిన సూచనలు చేశారో, ఇప్పుడు అవే చేశారు.

చిత్ర పరిశ్రమను నెలకొల్పాలన్న ధ్యేయం మళ్ళీ మొదటికి వచ్చింది. అయితే, ప్రభుత్వం కొత్త ఉత్సాహంతో చిత్రపరిశ్రమాభివృద్ధి సంస్థను ఒక దాన్ని స్థాపించడానికి నిర్ణయం తీసుకొనడం ఈసారి వచ్చిన కొత్తదనం.

సరిగా పది సంవత్సరాల క్రితం ఫిబ్రవరి రెండవ తేదీన ప్రముఖ నిర్మాతలు శ్రీ దుక్కిపాటి మధుసూదన రావు, శ్రీ ఎల్. వి. ప్రసాద్ ప్రభుత్వానికి ఒక వినతిపత్రం సమర్పించారు.

చిత్ర పరిశ్రమను తదితర పరిశ్రమల వలనే గుర్తించాలని. వాటికి యిస్తున్న ప్రోత్సాహమే దీనికి యివ్వాలని వారు చేసిన స

రాష్ట్రంలో కొత్తగా 180 బస్సురూట్లు: కర్నూలులో ఆర్.టి.సి. చైర్మన్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 7— రాష్ట్రంలో కొత్తగా 180 బస్సు రూట్లను ప్రవేశపెడుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ వి. నరసింగరావు ఇక్కడ తెలియచేశారు.

విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నరసింగరావు రాయలసీమ ప్రాంతంలోని వాహనాల ఉపయోగం కోసం కడపలో కోటి రూపాయల వ్యయంతో అన్ని హంగులు కలిగిన ఒక వర్క్‌షాప్‌ను నిర్మించనున్నట్టు తెలియచేశారు.

అటువంటి వర్క్‌షాపులనే త్వరలో విజయనగరం, కరీంనగర్‌లలో నెలకొల్పడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కర్నూలు బస్సుస్టాండ్

తగిన స్థలం లభించగానె కర్నూలులో అన్ని సౌకర్యాలతో కూడిన బస్సుస్టాండు నిర్మాణం జరుగగలదని శ్రీ నరసింగరావు పేర్కొన్నారు.

కడప జిల్లా జమ్మలమడుగులో బస్సు డిపోను నిర్మించడం జరుగగలదని ఆయన అన్నారు.

చేనేత వస్త్రాల నిల్వలు : మంత్రి శ్రీ కేశవులు వివరణ

రాష్ట్రంలో 60 లక్షల మంది చేనేత వరిశ్రమపై ఆధారపడి వున్నారని, కాని రెండు వేల మరమగ్గాలతోసహా రాష్ట్రంలో కేవలం అయిదున్నర లక్షల మగ్గాలే వున్నవని హాండ్‌లూమ్, పెక్స్‌ఫైల్స్ శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు మొన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ పరిస్థితి ఇలా వున్నప్పటికీ మార్కెట్ లేకుండా పెద్ద మొత్తంలో చేనేత వస్త్రాల నిల్వలు పేరుకొనిపోయివున్నాయని వాడని రెడీమేడ్ దుస్తులుగా తయారుచేసి, ప్రైవేటు సంస్థల ద్వారా కొనుగా, ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా విదేశాలకు ఎగుమతిచేయడం అభిలషనీయమని శ్రీ కేశవులు చెప్పారు.

రాష్ట్రంలో అరుకోట్ల నిలువైన ఉన్ని లభిస్తున్నదని, దానితో దుస్తులు తయారు చేసి హెచ్చుధరలకు ఖాదీ కమిషన్ సహాయంతో విక్రయించడం జరగాలని ఆయన అన్నారు.

హాస్టళ్ళ నిర్వహణ పరిశీలన కమిటీ కర్నూలు రాక

ప్రభుత్వం నిర్వహించే హాస్టళ్ళు, సాంఘిక, సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న హాస్టళ్ళు పనిచేస్తున్న తీరును గురించి పరిశీలించడానికి నియమించబడిన ప్రత్యేక కమిటీ నిన్న ఇక్కడకు వచ్చింది. శ్రీ వి. సత్యనారాయణ చైర్మన్‌గావున్న ఈ కమిటీలో లెజిస్లేటర్లు శ్రీయుతులు నానాదాస్, ఎం. శేషన్న, కాంతయ్య, సభ్యులు. శ్రీ అబ్బాస్ అలీఖాన్ కార్యదర్శి. ఈ బృందం స్థానిక హాస్టళ్ళను సందర్శించి, జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపింది.

కోయిలకుంట్ల తాలూకాలోని పెరుసోము లలో, కర్నూలు తాలూకాకు చెందిన లద్దగిరిలో రెండు కొత్త హాస్టళ్ళను ప్రారంభించనున్నారు.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకమునకు

జెర్సీ డైరీ ఫారం - నాగలదేవుపాడు

పై పారములోనున్న జెర్సీ, హోలెస్టెన్, గిరన్సీ, బర్‌షైర్ సంకరజాతి ఆవులు, పెయ్యలు, జెర్సీ ఆంబోతుతోనూ సుమారు ముప్పై (30) అమ్మకమునకుగలవు. మొత్తముగా కొనగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కావలసినవారు స్వయముగా సంప్రతింపవచ్చును. రూటు: ఏలూరునుండి జంగారెడ్డిగూడెం బస్‌రూట్‌లో 6 వ మైలు నాగులదేవుపాడు దిగవలెను.

అడ్రసు: రావులపల్లి మదన మోహనరావు పెదవేగి (పోస్టు)-(వయా) గోపన్నపాలెం. ఏలూరు తాలూకా. కృ॥ గో॥ జిల్లా.

ప్రకటన

శ్రీ బాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్ట్సు, సైన్సు & కామర్సు కాలేజీ, మార్టూరు.

ఇంగ్లీషు బోధించుటకు శాశ్వతిక జూనియర్ లెక్చరర్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడినది. దరఖాస్తుదారులు ఇంగ్లీషులో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలో పగు లేక సెకండు క్లాసు (60% మార్కులు తక్కువ లేకుండా) పొంది వుండవలెను. పూర్వానుభవము గలవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. దరఖాస్తులు సెక్రటరీ అండ్ కరస్పాండెంటుగారికి 18-11-74 తేదీలోగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తు కాపీలు సెక్రటరీ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ గారికిన్నీ, ఒంగోలు జిల్లా విద్యాశాఖాధికారికిన్నీ పంపవలెను. అర్హతగల అభ్యర్థులు తే 20-11-74 దీన ఉదయం 9-00 గంటలకు మా కాలేజీ ఆవరణలో వారి సొంత ఖర్చులతో ఇంటర్వ్యూకు రావచ్చును.

ఇమ్మడిశెట్టి సోమశేఖరశెట్టి
తే 4-11-74 యల్. యల్. బి.
సెక్రటరీ అండ్ కరస్పాండెంట్.

కావలెను

వీర్ ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ-10

మా సంస్థలో చివిధ శాఖలలో పనిచేయు నిమిత్తం ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. కనీస విద్యార్హత పదవ తరగతిలో ఉత్తీర్ణులు కావాలి. ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు సొంత చిరునామాతో స్టాంపులు అంటించిన కవరును పంపి వివరములు తెలుసుకోవచ్చును

ఎస్. పి. గుప్తా, బి.కామ్.,
87-స్టేట్ బ్యాంకు ఆఫీసర్స్ కాలనీ.
బెంజిలంపెనీ వద్ద.
విజయవాడ-10.

ఉద్యోగులు కావలెను

వ్యవసాయ సహకార లాభదాయక పథకం

వ్యవసాయ సహకార లాభదాయక పథకము క్రింద పని చేయుటకు చిత్తూరునకు సమీపమున 10 మైళ్ళ దూరములో చిత్తూరు-అవల్‌కొండ మార్గంలో మహాదేవ మంగళం ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రము దగ్గర కం 70 ఎకరాలలో ప్రతి. పొగాకు, చెఱకు పండించుటలో నేర్పుగల వ్యవసాయ పట్టభద్రులైనా సరే. లేదా రిటైరై ఆయా పంటలలో ప్రత్యేకానుభవం సంపాదించినవారైనాసరే ఉద్యోగాలకు అప్లై చేయవచ్చును.

మరియు ఆ క్షేత్రంలో హార్టీ ఫారం నడిపేందుకు ఒక డాక్టరుకూడా అవసరం.

ప్రతి పంటకు	పొలం	20 ఎకరాలు
పొగాకు	"	20 ఎకరాలు
చెఱకు	"	20 ఎకరాలు
హార్టీ ఫారం	"	10 ఎకరాలు

వ్యవసాయ క్షేత్రానికి అవసరమైన కరెంటు మోటారు వసతులున్నవి

1. ఉద్యోగులకు సమగ్రమైన వసతిగల గృహములు వ్యవసాయ క్షేత్రమందే కలవు.
2. రాక పోకలకు ఒక్కొక్కరికి మోటార్ సైకిల్ ఇవ్వబడును.

జీత-బత్తెములు

1. రాగల ఆదాయంలో ఖర్చులు పోను. 30 శాతము అదాయము ఇవ్వబడును
2. అవసరమైన మందుగానే కొంత అడ్వాన్సు సైకం ఇవ్వబడును.
3. హార్టీ ఫారానికి ఆకాయిదేషన్ వసతులున్నవి

స్వతంత్రంగానే జీవించాలనే వ్యక్తులు మొదలైనా ఇది నచ్చిన, క్రింది వారిని సంప్రతించవలసి దిగా కోరుచున్నాం.

హృణ్మయాంశెట్టి.
ప్రొప్రయిటర్,
సీతారామ అగ్రికల్చరల్ ఫారం,
11-8-11, పాత కచ్చేరి వీధి, చిత్తూరు.

సంగ్రహ వార్తలు

లిబరేషన్‌కు వచ్చిన నోబెల్ బహుమతి

ఆస్లో, నవంబర్ 7— కడచిన ఏడాది డాక్టర్ కిసింజర్‌తో పాటు నోబెల్ బహుమతిని పంచుకొన్న ఉత్తర వియత్నాం దౌత్య వ్యవహారపు లిబరేషన్‌కు ఇచ్చిన 60 వేల అమెరికన్ డాలర్లను తిరిగి నోబెల్ సంస్థకు పంపనున్నట్టు ఆ సంస్థ డైరెక్టర్ టిమ్‌గ్రేవె నిన్న ఇక్కడ చెప్పారు.

స్మగ్లర్లపై శ్రీలంక ప్రభుత్వం చర్యలు

కొలంబో, నవంబర్ 7— ఇండియా, శ్రీలంకల మధ్య సరకుల అక్రమరవాణా జరుపుతున్నట్టు అనుమానించిన శ్రీలంక జాతీయుల పాస్‌పోర్టులను శ్రీలంక ప్రభుత్వం రద్దుచేసినట్టు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

నేషనల్ అవామీపార్టీపై ప్రధాని భుట్టో ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబరు 7—బెలూచిస్తాన్ యువకులకు శిక్షణ ఇచ్చి, విచ్ఛిన్న కార్యకలాపాలలో పాల్గొనేట్టు చేయడానికి నేషనల్ అవామీపార్టీ ప్రధాన కార్యదర్శి కాబూల్‌లో ఒక కేంద్రాన్ని నెలకొల్పినట్టు పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఆరోపించారు.

రాష్ట్రంలో ట్రైల్ పంపిణీకి కొత్త పద్ధతి

హైదరాబాద్, నవంబరు 7— ట్రాన్స్‌పోర్టు కమిషనరు అధ్యక్షతగా, ట్రైల్ ఉన్నతిగారు, తదితరుల ప్రతినిధులు సభ్యులుగా వున్న ట్రైల్ పంపిణీ రాష్ట్ర స్థాయి సంఘం నవంబరు ఒకటి నుంచి ట్రైల్ పంపిణీకి కొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది.

బస్సులు, కంట్రాక్టు క్యారేజీలలో సహాలారీల యజమానులకు అభ్యర్థనపై దాహవానికి ఒక కాండ్ర స్థానిక పంపిణీ కేంద్రం ట్రైల్ పంపిణీ పర్మిట్ యిస్తారు.

రాష్ట్రంలో మొత్తం 17 పంపిణీ కేంద్రాలు వుంటాయి. హైదరాబాదు గుంటూరు మినహా మిగతావాటిలో వుండే కేంద్రాలు ఆ యా జిల్లాలకు ట్రైల్ పంపిణీ జరుపుతాయి. హైదరాబాదులోని కేంద్రం హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు, గుంటూరు కేంద్రం గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ట్రైల్ పంపిణీ చేస్తాయి.

దక్షిణాసియాలో అణ్వస్త్ర రహిత మండలం

ఆ ప్రాంతం దేశాలే చొరవతీసుకొనాలని జనరల్ అసెంబ్లీలో ఇండియా తీర్మానం

న్యూయార్క్, నవంబర్ 7— లనియాలో ఒక ప్రాంతంలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటుకు చొరవ ఆ ప్రాంతం దేశాలే తీసుకొనాలని సూచిస్తూ ఇండియా నిన్న సమితి జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

దక్షిణాసియాలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటు చేయాలన్న పాకిస్తాన్ తీర్మానానికి ప్రతిగా ఇండియా ఈ తీర్మానం ప్రతిపాదించింది.

ఈ ప్రాంతం దేశాలు సంప్రతింపులు జరిపిన తర్వాత భౌగోళికంగా అది ఏ యే ప్రాంతాలకు వర్తింపజేయాలన్న విషయంపై ఆ ప్రాంతం రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదరాలని ఇండియా తన తీర్మానంలో సూచించింది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ఇండియా స్పష్టీకరణ

దక్షిణాసియాలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన వల్ల తన అభిప్రాయాన్ని పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి ఇండియా విస్పష్టంగా తెలియచేసింది.

ప్రస్తుతం పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి అహ్మషాహి నిన్న భారత ప్రతినిధి శ్రీరిఖిలైపాల్‌ను కలుసుకొన్నారు.

ఈ సందర్భంలో దక్షిణాసియాలో అణ్వస్త్రరహిత మండలం ఏర్పాటు ప్రతిపాదనపట్ల ఇండియా తన అభిప్రాయాలను తెలియజేసింది.

దక్షిణాసియా అనియా ఖండంలోను, హిందూమహాసముద్ర ప్రాంతంలోను అంతర్భాగమని. అటువంటి పరిస్థితులలో దక్షిణాసియాకు మాత్రమే వర్తించే విధంగా పరిమితమైన అణ్వస్త్ర రహితమండలం ఏర్పాటు ఎంతవరకు ఆచరణయోగ్యమైన దన్న విషయాన్ని పరిశీలించాలని ఇండియా సూచించినట్టు తెలుస్తున్నది.

కోర్టులచే స్మగ్లర్ల విడుదల

న్యాయస్థానం తీర్పులపై కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 7—ఇటీవల ఎనిమిది మంది స్మగ్లర్లను విడుదల చేస్తూ హైకోర్టులు యిచ్చిన తీర్పులను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. స్మగ్లర్లకు వ్యతిరేకంగా ఇంకా ఎట్టి చర్యలు అవసరమనే విషయం కేంద్రం యోచిస్తున్నది.

హైకోర్టు తీర్పులలో అంతరంగిక భద్రతాచట్టంపై నిర్దిష్టమైన అభిప్రాయం వ్యక్తం కాలేదని కేంద్ర అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీప్రణబ్‌కుమార్ ముఖర్జీ అన్నారు. అయితే స్మగ్లర్ల నిర్బంధానికి సంబంధించిన ఆధారాలపై హైకోర్టులు తీర్పు నిచ్చాయని అన్నారు.

అరెస్టుచేసిన వ్యక్తులను అంచనేసే పత్రాలలో లోపాలు లేకుండా వుండడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం కొన్ని సాధారణ సూచనలు చేసిందని అన్నారు.

విముదలైనవారిని తిరిగి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించగా, ఆ విషయం పరిశీలిస్తున్నామని అన్నారు.

శ్రీమతి కాటూరి రాజ్యలక్ష్మమ్మ మృతి

విజయవాడ, నవంబరు 7—కీ॥శే॥ కాటూరి వేంకటేశ్వరరావుగారి ధర్మపత్ని రాజ్యలక్ష్మమ్మగారు (78), హంపిలో తమ పుత్రుడు శ్రీ కొండలరావు వద్ద ఈ నెల 7వ తేదీ రాత్రి 11 గంటలకు పరలోకంలో, వీరు కొంతకాలంగా పక్షవాత వ్యాధిచే బాధపడుతున్నారు. వీరికి ముగ్గురు కుమారులు, నల్గురు కుమార్తెలు కలరు.

ఇంతటి ఆకర్షణీయమైన నాయకీ నాయకుల రూపకల్పన మీరెన్నడూ చూసివుండరేమో!

సురేష్ మూవీస్
7 చక్రవాకం
ఈస్ట్‌మన్‌కలర్
7 వ వారం

నిర్మాత: డి.రామానాయుడు దర్శకత్వం: వి.మధుసూదనరావు
(విడుదల: ఆంధ్రప్రదేశ్ నవయుగ ఫిల్మ్స్)
తీలీఫోన్లు: ఆంధ్ర (గుంటూరు జిల్లా మినహా) శ్రీవెంకటరమణా పిక్చర్స్, కాకినాడ

సాదత్‌తో చర్చలపట్ల డాక్టర్ కిసింజర్ సంతృప్తి

కయిరో, నవంబర్ 7—పశ్చిమాసియాలో శాంతి సాధనకు ప్రయత్నం ఆ దేశాలలో పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ ప్రెసిడెంట్ సాదత్‌తో "ప్రయోజనకరమైన, నిర్మాణాత్మకమైన" చర్చలు జరిపి నిన్న ఇక్కడ నుంచి కువైట్ అరేబియా వెళ్ళారు.

మొన్న రాత్రి రోమ్ నుంచి ఇక్కడకు వచ్చిన డాక్టర్ కిసింజర్ మొన్న రాత్రి, నిన్న ఉదయం సాదత్‌తోను, ఈజిప్టు విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫాహ్మీతోను చర్చలు జరిపారు.

అన్వార్ సాదత్‌తో చర్చలు జరిపిన తర్వాత డాక్టర్ కిసింజర్ పత్రికల వారితో మాట్లాడుతూ పశ్చిమాసియా సమస్య పరిష్కారంపైన పురోగతి సాధ్యమని. తన కృషిని కొనసాగించుకొనాలని నిర్ణయించుకొన్నానని అన్నారు.

సాదత్ ప్రకటన

డాక్టర్ కిసింజర్ పట్ల తనకు "హృత్పూర్వక విశ్వాసం" కలదని, పశ్చిమాసియాలో సుస్థిర శాంతి సాధనకు ఆయన జరుపుతున్న కృషిని బలపరచగలనని చెప్పారు.

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి అమెరికా తీవ్రంగా కృషి చేయగలదని తాను విశ్వసిస్తున్నట్టు సాదత్ చెప్పారు.

ఒక వర్గానికు డాక్టర్ కిసింజర్ సమాధాన మిస్తూ టోర్రాన్ నది పశ్చిమ తీరాన ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంలో స్వతంత్ర దేశాన్ని ఏర్పాటుచేసే హక్కు పాలస్తీనా విమోచన సంస్థకు కలదని ఇటీవల రాబాట్‌లో జరిగిన శిఖరాగ్రసభ గుర్తించడంలో పరిస్థితి చిక్కులలో పడినదని అన్నారు.

ఈ నిర్ణయంలోగల చిక్కులను పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు.

రాబాట్ శిఖరాగ్రసభ నిర్ణయంవల్ల పశ్చిమాసియా సమస్య శాంతియుత పరిష్కారానికి అవకాశాలు లేనట్లు తాను భావించడం లేదని ఆయన అన్నారు.

వెంటనే కాకపోయినా తర్వాత అయినా పాలస్తీనా సమస్యను రాజకీయ సమస్యగా పరిగణించవలసి వుంటుందని డాక్టర్ కిసింజర్ చెప్పారు.

సినాయ్ నుంచి ఇజ్రాయెల్ రెండవసారి వైదొలగే విషయమై చర్చిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి శ్రీసాదత్ నిరాకరించారు.

ముఖ్యమంత్రి బెంగుళూరు ప్రయాణం.

హైదరాబాద్, నవంబరు 7 — ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 12 వ తేదీన ఇక్కడనుంచి బెంగుళూరు విమానంలో వెడతారు. అక్కడినుంచి కారులో శృంగేరి వెడతారు. 14 వ తేదీన రాజధాని తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి నవంబరు 11 ఇక్కడ నుంచి బయలుదేరి తుంగభద్ర దాటి వెళ్ళి, పంపాయతీ సమితిభవనానికి శంకుస్థాపనచేస్తారు. సాయంత్రం 4-30 గంటలకు సూర్యాపేటలో మూసీ ఆయకట్టు దార్ల సమావేశంలో ప్రసంగిస్తారు. అదే రోజు రాజధానికి తిరిగి వస్తారు.

శ్రీ రంగదాసు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 7—శాసనసభ గత సమావేశంలో చేసిన ప్రకటనకు కట్టుబడి, డిశంబరులోనే ఎన్నికలు జరపాలని అసెంబ్లీలో ప్రోగ్రెసివ్ బ్లాక్ నాయకుడు శ్రీ రంగదాసు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు డిశంబరులోనే ఏర్పాటుచేసి, 1975 జూన్‌లోగా గ్రామ పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు జరపడానికి వీలుగా గ్రామ పంచాయతీ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

కెప్టెన్ పటౌడీ

1961 లో మొట్టమొదటిసారిగా టెస్టు జీవితాన్ని ప్రారంభించి ఇప్పటివరకు 42 టెస్టులలో పాల్గొన్న పటౌడీ నాల్గు సంవత్సరాల విరామం తర్వాత తిరిగి భారత జట్టు కెప్టెన్ బాధ్యతలను స్వీకరిస్తున్నారు.

1941 జనవరి 5 వ తేదీన జన్మించిన మన్సూర్ అలీఖాన్ పటౌడీ 1962లో భారత జట్టు వెస్టిండీస్ పర్యటన సందర్భంగా వైస్ కెప్టెన్‌గా ఎన్నికైనారు. ఆ జట్టు కెప్టెన్ నారీ కంట్రాక్టర్ గాయపడడంతో పటౌడీ మొదటిసారిగా 21 వ ఏట కెప్టెన్ బాధ్యతలను స్వీకరించారు. భారతజట్టు కెప్టెన్‌లలో అయనే చిన్న వయస్కుడు.

1974 లో భారతజట్టు వెస్టు ఇండీస్ పర్యటనకు వెళ్ళలోపే ముందు క్రికెట్ సెలక్షన్ కమిటీ అ కమిషన్ చైర్మన్ విజయ్ మర్చంట్ కాస్టింగ్ ఓటుతో అజిత్ వాడేకర్‌ను కెప్టెన్‌గా ఎన్నుకున్నది

పటౌడీ ఇప్పటికి 42 టెస్టు మ్యాచిలలో పాల్గొన్నారు. అందులో 36 మ్యాచిలకు కెప్టెన్‌గా వ్యవహరించారు. 77 ఇన్నింగ్స్‌లలో ఆయన 2699 పరుగులుచేశారు. మూడు ఇన్నింగ్స్‌లో ఆయన బాట్ కాలేదు 1964లో న్యూఢిల్లీలో ఇంగ్లండ్‌లో జరిగిన టెస్టు మ్యాచిలో పటౌడీ 203 పరుగులుచేసి బాట్ కాలేదు.

అరిగార పటౌడీ ఈ క్రింది మ్యాచిలలో అయిదు సెంచరీలు చేశారు:

